క్లుప్తంగా

స్విమ్మింగ్‌లో స్వామి నాయుడు ప్రతిభ



స్వామి నాయుడును అభినందిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన పాఠశాల విద్యార్థి బలగ స్వామి నాయుడు ఏపీ సబ్ జూనియర్ అండ్ జూనియర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి వివిధ పతకాలు సాధించి వ్యక్తిగత చాంపియన్షిప్ సాధించాడు. ఈ మేరకు బుధవారం స్వామి నాయుడును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. స్వామి నాయుడు 100 మీటర్స్ ఫ్రీ స్టైల్ గోల్డ్ మెడల్, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ గోల్డ్ మెడల్, 100 మీటర్స్ బటర్ ఫ్లై గోల్డ్ మెడల్, 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్‌లో గోల్డ్ మెడల్, 200 మీటర్స్ వ్యక్తిగత మెడ్లే గోల్డ్ మెడల్‌తో కలిపి మొత్తం 5 బంగారు పతకాలు సాధించడంతో వ్యక్తిగత చాంపియన్‌షిప్ అవార్డుతో ఏపీ స్టేట్ ఫాస్టెస్ట్ స్విమ్మర్‌గా నిలిచాడు.

విద్యార్థికి కలెక్టర్ సాయం



కలెక్టర్‌ను సాయం కోరుతున్న వృద్ధుడు

ఏలూరు(మెట్రో): ఆయన వయసు 72 ఏళ్లు. తన కూతురికి ఇద్దరు పిల్లలు. సుమారు 15 ఏళ్ల క్రితం ఆమె నుంచి భర్త విడిపోయారు. అప్పటి నుంచి ఆ పిల్లలను ఆయనే పోషిస్తున్నారు. చదివిస్తున్నారు. ఈ క్రమంలో తన రెండో మనవడు తాడిగడప మహేష్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి సీటు కోసం కలెక్టర్ కె.వెట్రిసెల్వి వద్దకు వచ్చారు. తన మనవడి చదువు కోసం సాయం చేయాలని కోరారు. వృద్ధుడి అర్జీని పరిశీలించిన కలెక్టర్ తక్షణమే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించారు. అడిగిన వెంటనే కలెక్టర్ కె.వెట్రిసెల్వి సాయం చేశారని లింగపాలెం మండలం తిమ్మక్కపాలెంకు చెందిన వృద్ధుడు బుల్లా నాగేశ్వరరావు తెలిపారు.

బీఎస్సీ కోర్సులపై అవగాహన

దెందులూరు: ఆశ్రం కళాశాలలో ఈనెల 25, 26 తేదీల్లో ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు బీఎస్సీ కోర్స్ పై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్టు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ రెండు రోజులు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆశ్రం కళాశాలకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఖాళీ స్థలాల్లో ప్రమాద ఘంటికలు

- అడవులను తలపిస్తున్న చెట్లు, తుప్పలు
- విష పురుగులు, దోమలకు ఆవాసాలు
- ఏలూరు నగరంలో 757 ఖాళీ ప్రదేశాలు
- ఏటా కార్పొరేషన్‌కు రూ.70 లక్షల ఆదాయం



స్థానిక ఎన్ఆర్‌పేటలోని ఖాళీ స్థలంలో ఇలా..



ఎన్ఆర్‌పేటలో ఖాళీ స్థలంలో పెరిగిన తుప్పలు, చెత్తాచెదారాలు



ఏలూరు శాంతినగర్ 8వ రోడ్డులోని ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు



ద్వారకానగర్‌లో ఖాళీ స్థలంలో పేరుకు పోయిన చెత్త, నిల్వ ఉన్న వర్షం నీరు

ఏలూరు (టూటౌన్): ఏలూరు కార్పొరేషన్ పరిధిలో ఇబ్బడిముబ్బడిగా ఉన్న ఖాళీ స్థలాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటంతో విష పురుగులు, దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లో పడేస్తున్న వ్యర్థాలు కుళ్లి దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఏలూరు కార్పొరేషన్‌లోని 50 డివిజన్లు,79 సచివాలయాల పరిధిలో మొత్తం 757 ఖాళీ స్థలాలను అధికారికంగా గుర్తించారు. వీటి నుంచి ప్రతి ఏటా పన్నుల రూపంలో నగరపాలక సంస్థకు రూ.70 లక్షల మేరకు ఆదాయం వస్తోంది. ఇళ్ల మధ్యనే ఖాళీ స్థలాలు ఉండటం, వాటిలో వర్షం నీరు, పురుగులు, పాములు, దోమలు ఇలా పలు రకాల వాటికి ఆవాసాలుగా మారిపోతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

స్థలాలు ఇక్కడ.. యజమానులు ఎక్కడో!

జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు పెద్ద ఎత్తున చెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. ముళ్ల చెట్లు, పొదులు వంటివి పేరుకు పోతున్నాయి. ఖాళీ స్థలాల్లో మెరక చేయడం, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడం వంటివి చేయడం ద్వారా సమస్య కొంత వరకైనా నివారించవచ్చని స్థానికులు సూచిస్తున్నారు. స్థలాలు ఇక్కడ యజమానులు మరో చోట ఉండటంతో వీటిని పట్టించుకునే వారే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దోమలకు ఆవాసాలు

ప్రతి వీధిలోనూ దర్శనమిచ్చే ఖాళీ ప్రదేశాలు దోమలకు ఆవాసాలుగా మారిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో ఖాళీ ప్రదేశాలు రోడ్లు, డ్రెయిన్ల కంటే పల్లంగా ఉండటం వల్ల వర్షాకాలంలో పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిలో దోమలు తమ సంతతిని పెంచుకుంటున్నాయి. దోమల కారణంగా సమీపం నివాసితులు జ్వరాల బారిన పడుతున్నారు. ఖాళీ ప్రదేశాల్లోని చెత్తలో వివిధ రకాల జంతువులు, కీటకాలు చేరడంతో రాత్రి వేళల్లో ఒక రకమైన ధ్వనులు వస్తున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

మెరక చేయించాలి



ఏలూరు నగర వ్యాప్తంగా ఉన్న ఖాళీ ప్రదేశాలను మెరక చేసే విధంగా యజమానులపై అధికారులు ఒత్తిడి తీసుకురావాలి. సమీపంలో ఉన్న రోడ్లు, డ్రెయిన్ల కంటే మెరకలో ఉండే విధంగా ఖాళీ ప్రదేశాలను చదును చేయించాలి. ప్రతి ఏటా స్థలాల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాలను తప్పనిసరిగా శుభ్రం చేయించాలి.

– జి.గోపి, సీఐటీయూ నాయకుడు, ఏలూరు

పర్యవేక్షణ కూడా చేయాలి



ప్రతి ఏటా వేకెంట్ ల్యాండ్ టాక్స్ (వీఎల్‌టీ) వసూలు చేసే నగరపాలక సంస్థ అధికారులు వాటిని పర్యవేక్షణ కూడా చేయాల్సిన అవసరం ఉంది. స్థానికంగా ఉండే స్థల యజమానులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న స్థలాల యజమానులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసే విధంగా చూడాలి.

– పి.ఆదిశేషు, చేతి వృత్తిదారుల సంఘం నాయకుడు, ఏలూరు

సత్యనారాయణ మృతి



సత్యనారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జయప్రకాష్

ఏలూరు టౌన్: ఏలూరు పోణంగికి చెందిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు గేదెల సూర్యప్రకాష్ సోదరులు నాగ వెంకట సత్యనారాయణ బుధవారం మృతిచెందారు. ఆయన స్వగృహం వద్ద మృతదేహానికి వైఎస్సార్ సీపీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు గుడిదేశి శ్రీనివాసరావు, నెరుసు చిరంజీవి, మున్నుల జాన్ సత్యనారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి నిధులు

ఏలూరు (టూటౌన్): 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.94 కోట్లతో ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి చేయనున్నట్టు కమిషనర్ ఎ.భానుప్రతాప్ తెలిపారు. నిధుల వినియోగానికి అప్రూవల్ వచ్చిందన్నారు. త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగరంలో అధిక వర్షాల వల్ల కొంత ఇబ్బంది ఉందన్నారు. వర్షం నీరు రోడ్లపై చేరుతుందని అరగంటలోపు నీరు డ్రెయిన్ల ద్వారా లాగేస్తుందని తెలిపారు. ప్రజలకు అసౌకర్యాని గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

స్థానిక సమస్యలపై ఏకరువు



శివారెడ్డికి సమస్యలు వివరిస్తున్న స్థానికులు

ఏలూరు (టూటౌన్): తమ ప్రాంత సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ పోణంగి రోడ్డులోని రాజరాజేశ్వరినగర్ ప్రాంత ప్రజలు నగరపాలక సంస్థ అధికారులకు మొరపెట్టుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు డిప్యూటీ కమిషనర్ పి.శివారెడ్డి బుధవారం సాయంత్రం ఆ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి పేరుకు పోవడంతో వర్షం నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో రోడ్డుపైనే నిలిచిపోతున్నాయని స్థానికుడు, సామాజిక కర్యకర్త ఎండీ ఇస్మాయిల్ షరీఫ్ డిప్యూటీ కమిషనర్ శివారెడ్డికి వివరించారు. తమ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న కుక్కలు, పశువుల బెడద అరికట్టాలని, పశువుల దొడ్డిని ఏర్పాటు చేయాలని కోరారు. తమకు సమీపంలో ఉన్న కంపోస్టు యార్డు నుంచి వచ్చే దుర్గంధం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కంపోస్టు యార్డును వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు. అవసరమైన చోట రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని స్థానికులు శివారెడ్డిని కోరారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్టు స్థానికులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక అశోక్ నగర్ సబ్‌స్టేషన్‌లో ఉన్న స్టేషన్ రోడ్ ఫీడర్‌లో క్యాపిటల్ వర్క్స్, లైన్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏలూరు డివిజన్ ఈఈ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. గోపాలుని వారి వీధి, వెంకట రామ థియేటర్ ఏరియా, పవర్ పేట రైల్వే స్టేషన్ ఏరియా, కూనిశెట్టి వారి వీధి, కంకణాలవారి వీధి, శేఖర్ వీధి, మండూరి వారి వీధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	48	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	50
వంకాయలు (కాంతులు)	24	బీన్లచిక్కుడు	120
వంకాయలు (తెలుపు)	28	చామదుంపలు	36
బెండకాయలు	26	ముల్లక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	74	కంద	00
కాకర కాయలు	30	బీట్‌రూట్	38
బీరకాయలు	24	కీరా దోస	40
బీరకాయలు (పందిరి)	30	ఫ్రెంచ్‌బీన్స్	96
క్యాబేజీ	26	అల్లం	60
క్యారెట్	40	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	24	పాలకూర	12
బంగాళదుంపలు	28-32	తోటకూర	10
ఉల్లిపాయలు	26	చుక్కకూర	12
గోరుచిక్కుడు	36	గోంగూర	07-10
దోసకాయలు	24	పుదీనా	05
అనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	96
పొట్లకాయ(1)	25-30	చిలకదదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	38
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	35
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	21
ఏలూరు - అమరావతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో 22సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	26
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	36
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	29
ఏలూరు - తిరుపతి	16.00	4830	34

విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

దెందులూరు: విద్యార్థులు తమ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని చాటపర్రు వైద్యాధికారి జి.కృష్ణ అన్నారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీహెచ్‌ఈఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆప్తమాలిక్ ఆఫీసర్ జీవీ రెడ్డి 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది విద్యార్థులకు కళ్లజోళ్లకు సిఫార్సు చేశారు. సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలని, ఆకుకూరలు, పాలు అధికంగా తీసుకోవాలని సూచించారు. ఏఎన్‌ఎం రాణి, సీహెచ్ మోహన్ బాబు, కిరణ్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

త్వరలో ఎస్సీ సెల్ కమిటీల నియామకం



విజయరాజును కలిసిన పార్టీ నాయకులు

దెందులూరు: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ అన్ని నియోజకవర్గాల కమిటీలను నియమించనున్నట్టు ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ అన్నారు. బుధవారం చొదిమెళ్లలోని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చింతలపూడి నియోజకవర్గంలో కమిటీల నియామకం ఖాళీలు, ఇతర అంశాలపై ఆయన చర్చించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రేమ బాబు, సర్పంచ్ కొర్రపాటి ప్రభుదేవా, నాయకులు శేషు ఉన్నారు.

ఆడబిడ్డ నిధికి హ్యాండిచ్చారు

- ఎన్నికల ముందు ఆర్భాటంగా హామీలు
- ఏలూరులోని పలు డివిజన్లలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ



36వ డివిజన్‌లో రీకాలింగ్ బాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఫ్ల కార్డులను ప్రదర్శిస్తున్న నాయకులు



46వ డివిజన్‌లో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జేపీ

ఏలూరు టౌన్: టీడీపీ, జనసేన పార్టీ అధినేతలు ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు గుప్పించారని, టీడీపీ నేతలు ఏకంగా నీకు 15వేలు, నీకు 15వేలు, అంటూ చెప్పటమే కాకుండా, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ ఆడబిడ్డనిధిగా నెలకు రూ.1500 వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామంటూ ఆర్భాటంగా ప్రగల్భాలు పలికి నేడు కూటమి నేతలు చేతులెత్తేశారని వైఎస్సార్ సీపీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) ఎద్దేవా చేశారు. ఏలూరు 46వ డివిజన్‌లో పార్టీ ముస్లిం మైనార్టీ కన్వీనర్ రియాజ్ అలీఖాన్ ఆధ్వర్యంలో, 36, 37, 38 డివిజన్లలో భాస్కర్ల నాగవెంకట బాచి, ఎచ్చర్ల ఉమామహేశ్వరరావు, దుర్గారావు, కింగ్ రాజు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. రీకాలింగ్ బాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఫ్ల కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి డబ్బులు వేయటానికి రాష్ట్రాన్ని అమ్మేసినా చాలదని స్వయంగా మంత్రి అచ్చెంనాయుడు సభలో చెప్పటం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ఇంట్లో ప్రతి మహిళకూ నెలకు రూ.1500 వేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడచిన అనంతరం టీడీపీ ప్రభుత్వం మహిళలను దారుణంగా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వైఎస్సార్‌సీపీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కరోనా వంటి ఆర్థిక కష్టకాలంలోనూ ప్రతి మహిళకు ఏడాదికి ఆర్థిక భరోసా కల్పిస్తూ రూ.18750 డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లోనే జమచేశారని గుర్తు చేశారు. అధికారం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంతకైనా తెగించారని ఆరోపించారు. హామీల అమలుపై తమకు పూర్తిస్థాయి అవగాహన ఉందని, అమలు చేయకపోతే తన కాలర్ పట్టుకోవచ్చని మంత్రి లోకేష్ నాడు ఒక మీడియా ఇంటర్వ్యూలో చెప్పారని గుర్తు చేశారు.

కక్షపూరిత రాజకీయాలు

ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్ అలీఖాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కేవలం కక్షపూరిత రాజకీయాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లలో పెట్టేందుకు మాత్రమే ప్రయత్నిస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం గుర్తుకు రావటం లేదని ఆరోపించారు. ఏడాది కాలంలోనే ప్రజల్లో ఇంత దారుణమైన అసంతృప్తి తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం ఇదే అన్నారు. కార్యక్రమాల్లో పార్టీ ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నెరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, తులసీ వర్మ, యువజన నాయకులు దాలి వెంకటేష్, బండ్లమూడి సునీల్, సాయి ప్రదీప్, బసవ, సత్యనారాయణ, రమేష్, కోటి, నాగరాజు, శ్యామ్, ఠాగూర్, డానియేల్, స్థానిక నాయకులు ఉన్నారు.

మ్యూజియంకు సౌండ్ సిస్టమ్ అందజేత



మ్యూజియంకు సౌండ్ సిస్టమ్ అందిస్తున్న ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): మానవత జిల్లా కేంద్ర నియంత్రణ, విద్యానిధి కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు రామకోటి ప్రాంగణంలో ఉన్న ఏలూరు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల (ఏలూరు మ్యూజియం)కు సందర్శకుల ఉపయోగార్థం మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు. దీనిని ఐదు జిల్లాల పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.తిమ్మరాజు, టెక్నికల్ ఇన్‌చార్జి స్వర్ణ సత్యవతిలకు అందించారు. కార్యక్రమంలో మండల చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మల, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు, జిల్లా కన్వీనర్ పోలవరపు దేవ రత్నాకరరావు, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ పోడూరి కనకదుర్గ, ఏలూరు యూనిట్ కోశాధికారి అల్లూరి మోహిని, సంయుక్త కార్యదర్శి గారపాటి పద్మజా వాణి, సభ్యులు ద్రోణాదుల శ్రీనివాసు, బీవీ సుబ్బారావు, పుల్లాభొట్ల సత్యవాణి, కడుపు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిద్దాం



సమావేశంలో నినదిస్తున్న ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు

జంగారెడ్డిగూడెం: ఆదాని తెస్తున్న స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. స్థానిక ధర్మన్న స్మారక భవనంలో ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం సరియం రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కేవీ రమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మానుకొండ జీవరత్నం, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు జంపన వెంకటరమణ రాజులు మాట్లాడారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు టీడీపీ, జనసేన పార్టీలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి స్మార్ట్ మీటర్ల తీసుకొచ్చారని విమర్శించారు. సమావేశంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్‌ఐ, పట్టణ గుడిసే వాసుల సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల రద్దు కోసం ఉద్యమించాలి

కుక్కునూరు: స్మార్ట్ మీటర్ల రద్దుకు ప్రజలంతా కలిసి ఉద్యమించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ జిల్లా కమిటీ సమావేశం పార్టీ కుక్కునూరు కార్యాలయంలో బాసిన సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. గౌస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి అదాని స్మార్ట్ మీటర్లను ప్రజల అనుమతి లేకుండా బిగిస్తున్నారని, వీటికి సెల్‌ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లకు సుమారు రూ.25 వేల కోట్ల భారాన్ని జనం నెత్తినవేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ సంస్థలను తెగ నమ్ముతుందని విమర్శించారు. నాయకులు కట్టం వీరస్వామి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి షేక్ మున్ని పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్‌పై ఏలూరు భాష్యం స్కూల్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కోసం అమలు చేస్తున్న మహిళా చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలకు ఎలాంటి ప్రమాద స్థితిలోనైనా భయపడకుండా డయల్ 112 సేవలు, ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100కు సమాచారం అందించాలన్నారు.

పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దెందులూరు: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి క్రమశిక్షణ నిరంతర సాధన ప్రణాళికతో ఉన్నత స్థానంలో అధిరోహించాలని స్వచ్ఛంద సేవా సంస్థ ట్రేస్ ఇండియా డైరెక్టర్ అన్నారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక మోడల్ ప్రైమరీ పాఠశాలలో హెచ్‌ఎం నంబూరి రాంబాబు అధ్యక్షతన 80 మంది విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు అందజేశారు. దాత యాంజిలోను హెచ్‌ఎం రాంబాబు, ఉపాధ్యాయులు శ్రీదేవి, కళ్యాణి, వరలక్ష్మి, రాము, సుమశ్రీ అభినందించారు.